# వలిగొండ మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా,గౌరవాధ్యక్షులు సాయిని యాదగిరి,అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు దొంత శ్యాంసుందర్, కోశాధికారి నామాల జగన్మోహన్,డైరెక్టర్ పెండెం విగ్నేష్ కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుఅర్పించారు.ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మొట్టమొదటిసారి మంత్రి పదవిని త్యాగం చేసిన మహానేత డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ అని భారత స్వాతంత్రోద్యమం, నిజాం రాచరికనికి వ్యతిరేకంగా జరిగిన సాయిధ పోరాటం, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమాలో క్రియాశీలకంగా పని చేసిన తెలంగాణ ఉద్యమ యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. చేనేత సహకార సంఘాల ఏర్పాటుకు బీజం వేసి చేనేత కార్మికుల అభ్యున్నతికి, పద్మశాలీల ఐక్యతకు పాటుపడి మహోన్నతవ్యక్తి,ఆయన రాజకీయంగా ముఖ్యమంత్రి పదవి తృటిలో చేజారిన, గవర్నర్ పదవి ఇస్తామన్న సున్నితంగా తిరస్కరించిన నికార్సైన ప్రజా నాయకుడు డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన ఉద్యమ స్ఫూర్తి కొనసాగిస్తూ ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కుల పెద్దలు గంజి నారాయణ, బడుగు సత్యనారాయణ, ఐటి పాముల కుమార్, జెల్లా నందయ్య, ఐటిపాముల ప్రభాకర్ గంజి బాలనరసింహ, రాపోలు శ్రీనివాస్, మిరియాల వెంకటేశం, రాపోలు సుధాకర్ గుంటి రవీందర్, తాటి రాములు జిల్లా నరహరి, గర్దాస్ మనోహర్ మేన గణేష్ ,పాపనీ రాజు, పారుపల్లి నరసింహ, మిరియాల శేఖర్, రచ్చ దశరథ, గంజి ధనంజయ కూరపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## అధికారులు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అనిల్ (శుభోదయం న్యూస్):



సంగారెడ్డి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు సురక్షితంగా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు, ఈ మేరకు ఆర్డీవోలు తహశీల్దారులు, నీటిపారుదల, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ,అగ్నిమాపక శాఖ, అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. నిత్యం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

## ఘనంగా శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం మరియు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించు కొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలంగాణ కోసం తన మంత్రి పదవిని రుణాప్రాయంగా త్యాగం చేశారని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారని కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పోచమ్మల గణేష్ పద్మశాలి సంఘం నాయకులు పెంటయ్య బల్ల పెంటయ్య.నరేందర్ మోహన్.శ్రీశైలం.చింతల స్వామి. సుంకోజు దామోదర్ చారి,కైలాస్, చిలుక వెంకటేశం,టైలర్ రాము.బొద్దుల సత్యనారాయణ.వల్లకాటి రామచంద్రం పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిపోర్టర్ జి నరహరి (శుభోదయం న్యూస్):



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మరియు మాజీ కార్పొరేటర్లు మహిళ అధికారులు డ్వాక్రా సంఘాల ప్రతినిధులు జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

# రాజకీయ నాయకులు చొరవ తో బహుజనలకు తీవ్ర అన్యాయం

: బండారి సునంద్

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : గద్వాల్:



జోగులాంబ గద్వాల జిల్లాలోని విలేకరుల సమావేశంలో బండారి సునంద్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో కనీసం ఎస్సీలకు ఎంపీపీ లలో మరియు జడ్పిటిసి లలో ఒక్క రిజర్వేషన్ కూడా కల్పించకపోవడం అనేది ఎంత మూర?త్వమైన చర్య అనేది మీ విజ్ఞతకే వదిలేస్తున్నా అని బండారి సునంద్ అన్నారు. అదేవిధంగా గట్టు మండల జడ్పిటిసి అత్యధిక జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గం చెందిన వారున్నారు అలాంటి మండలంలో కూడా ఓసి వర్గానికి కేటాయించడం ఎంతవరకు సమన్వయము ఒకసారి పునరాలోచన చేసుకొని రిజర్వేషన్ మార్చాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి న్యాయం లో జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ 42 శాతం రిజర్వేషన్ గద్వాల్ నియోజకవర్గంలో కనిపించడం లేదని అన్నారు. 0.80శాతం ఉన్న లకు జిల్లా లో ఒక్కటైన జడ్పీటీసీ లేదా ఎంపీపీ స్థానాలు కల్పించాలి అదేవిధంగా జనాభాపరంగా ఒక మండలంలో ఎక్కువ జనాభా ఉన్న బీసీలకు కొన్ని మండలాలు కేటాయించాలీ కానీ ఒక్క పర్సెంట్ లేని వాళ్ళ ఓసీలకు కల్పించడం అనేది చాలా హేయమైన చర్యగానే భావిస్తున్నాం.కాబట్టి తక్షణమే మార్చి కొత్త రిజర్వేషన్ మళ్ళీ ప్రకటించకపోతే కచ్చితంగా మేము కోర్టుకు వెళ్లాల్సిన సందర్భం ఉన్నది. రాజ్యాంగబద్ధంగా ఉండాలి గాని రిజర్వేషన్లు ఇవి రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని మేము అనుకుంటున్నాం కాబట్టి తక్షణమే రిజర్వేషన్స్ మార్చి మళ్లీ కొత్త రిజర్వేషన్స్ ప్రకటించాలని కోరుతున్నామని బండారి సునంద్ అన్నారు.

# దళితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వివక్ష నశించాలి

బి ఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :



ఈ సందర్భంగా గంజిపేట రాజు శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. నేడు గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో రిజర్వేషన్ ప్రక్రియను తీయడం జరిగింది.అయితే గద్వాల నియోజక వర్గంలో ఐదు మండలాలలో ఎక్కడ కూడా దళితులు ఓటర్లు లేరా ? ఈఐదు మండలాల్లో ఏ ఒక్క గ్రామంలో గానీ,మండలలలో గానీ,ఏ పల్లెలలో గానీ దళిత ఓటర్లు లేరా? ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళులేని కబోధిలా దళితుల పట్ల వివక్ష వ్యవహరిస్తోంది.ఈ ఐదు మండలాలు ఏ ఒక్క మండలంలో కూడా జెడ్పిటిసి మరియు ఎంపీపీ స్థానాలలో దళితులకు ఎందుకు ఖరారు చేయలేదు. దళితుల పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వివక్షకు దిగడం సిగ్గుచేటు. దళితుల పట్ల రాజకీయ కక్ష పూరితమైన కుట్రలో భాగంగానే గద్వాల నియోజకవర్గంలోని 5 మండలాల్లో ఒక్క మండలంలో కూడా జడ్పిటిసి ఎంపీపీ రిజర్వేషన్లు కల్పించలేదంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి దళితుల పట్ల ఉన్న వివక్ష ఏంటో తేలిపోయింది అన్నారు.ఈ రిజర్వేషన్లు కేవలం కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా అమలు పరచారు. సమాజానికి రాజ్యాంగం అందించే రాజకీయ సమాన హక్కులు,గౌరవాన్ని,దళితులు పొందకుండా నిర్వీ ర్యం చేసే కుట్రకు తెర లేప్పింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. తక్షణమే జెడ్పిటిసిలు ఎంపీపీ రిజర్వేషన్ ప్రక్రియను నిలుపుదల చేసి మరల ఈ రిజర్వేషన్ సవరణ చేసి దళిత సామాజిక వర్గానికి ఎంపీపీ రెండు జెడ్పిటిసిలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

# రామాయంపేటలో బటర్ ఫ్లయ్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 27:-



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ అభివృద్ధి వైపు మరో ముందడుగు పడింది.మున్సిపాలిటీ పరిధిలో ధర్మారం చౌరస్తా రోడ్డు నుండి సిద్దిపేట చౌరస్తా వరకు అక్కడ నుండి మెదక్ బ్రిడ్జి వరకు రూ.1.80 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 200 బటర్ ఫ్లయ్ లైట్లను శనివారం నాడు సిద్దిపేట చౌరస్తాలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ రామాయంపేట పట్టణ ప్రజల 30 ఏళ్ల కల ఇప్పుడు నెరవేరిందన్నారు.మున్సిపాలిటీ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు.గత పది సంవత్సరాలుగా ఈ పట్టణానికి పెద్దగా అభివృద్ధి ఎవరు చేయలేదని,భవిష్యత్తులో మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధి పథంలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిబిఐటి ఎమ్ సి ఎ విభాగంలో ఘనంగా దసరా పూజా కార్యక్రమం


హైదరాబాద్, (శుభోదయం న్యూస్):



చైతన్యభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , హైదరాబాద్‌లోని ఎమ్ సి ఎ విభాగంలో దసరా పూజా కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. విభాగాధిపతి డా. బి. ఇందిరా గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దసరా సందర్భంగా నిర్వహించిన ఈ పూజలు విద్యార్థులకు సాంప్రదాయ విలువలను తెలియజేయడమే కాక, సత్సంకల్పాలతో విద్యా, వృత్తి జీవితాల్లో విజయాలను సాధించాలనే ప్రేరణను కలిగించాయి.ఈ సందర్భంగా విభాగాధిపతి డా. బి. ఇందిరా మాట్లాడుతూ, “దసరా శుభకార్యం అజ్ఞానంపై జ్ఞానానికి, చెడుపై మంచికి విజయానికి సంకేతం. ఈ పండుగ మనందరికీ స్ఫూర్తిదాయకం” అని పేర్కొన్నారు.

## గద్వాల్ తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

గద్వాల్, జిల్లా ప్రతినిధి - రమేష్ (శుభోదయం న్యూస్) :



గద్వాల్ జిల్లా కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కార్యాలయం సిబ్బందితో కలిసి తాసిల్దార్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన ఏకైక వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. అదే విదంగా ఆయన జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అజిత్ మల్లికార్జున్ తాసిల్దార్ నాగేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లలిత త్రిపుర సుందరీ దేవి అవతారం లో అమ్మవారు.

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల వ్యాప్తంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురుస్వామి సంతోష్ కుమార్ మాట్లాడుతూ బీర్కూర్ పట్టణ కేంద్రం లోని హనుమాన్ మందిరంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అరవరోజు రోజు శ్రీ లలిత త్రిపుర సుందరీ అవతారం లో భక్తులకు అమ్మవారు దర్శనమించారు. వేకువ జాముల నిద్ర లేచి స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గురు స్వాములు గాండ్ల సంతోష్ కుమార్,శివకుమార్, భవానీలు శంకర్ సింగ్,శివకుమార్,వీరు,కొట్టం మహేష్,శివాజీ తదితర స్వాములు పాల్గొన్నారు.

## చిన్నప్పటి నుంచే సేవభావం అలవాటు చేసుకోండి

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :



వడ్డేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్‌లో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థిని, విద్యార్థుల కు శాంతినగర్ సేవా సమితి సభ్యుడు షేక్ అస్లాం షరీఫ్ తన తండ్రి షేక్ ఖాదర్ షరీఫ్ 30వ వర్ధంతి సందర్బంగా శనివారం తమ చదువు కు అవసరం అయ్యే సామాగ్రి ఒక కిట్ లా తయారు చేసి వారికి అందించారు. ఈ సందర్బంగా తాను మాట్లాడుతు”2004 వ సంవత్సరము నుంచి ప్రతి వర్ధంతి కి సేవా కార్యక్రమం చేస్తున్నాని, ఈ సేవా చేయడం లో తనకు ఆనందం మరియు సంతోషం గా ఉంది అని, విద్యర్థిని, విద్యార్థులు చిన్నప్పట్టి నుంచి సేవా భావం అలవాటు చేసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులు కరాటే లో ప్రతిభ చూపడం తో పాటు చదువు లో కూడా మంచి ప్రతిభ కనబరచి పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకోని రావాలని,ఈ వర్షాలు తగ్గిన తరువాత మరింత మందికి ఈ సామాగ్రి ని అందిస్తామని, శారీరక దృఢత్వం కొరకు కరాటే నేర్పుతున్న బ్లాక్ బెల్ట్ మాస్టర్ సద్దాం కు ఒక బహుమతి మరియు శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో సేవా సమితి సభ్యుడు దాసువరం నాగరాజు, పవన్, వెంకటేష్ పాల్గొన్నారు.

